## ఉపకార వేతనాలకు బయోమెట్రిక్ తప్పనిసరి



**నెల్లూరు టౌన్ ఆగస్టు 11, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 2022-23 ఏడాదికి సంబంధించిన ఉపకార వేతనాలకు తప్పనిసరిగా బయోమెట్రిక్ వేయాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎ.నిర్మలాదేవి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా మైనార్టీ సంక్షేమశాఖా కార్యాలయంలో ఆమె చాంబర్‌లో విలేఖరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండల పాఠశాల, కళాశాలల్లో ఐఎన్ఓఎస్, హెచ్ఓఎల్ఎస్‌ల అధికారుల బయోమెట్రిక్ జిల్లా నోడల్ అధికారి సమక్షంలో జరపవలసి ఉన్నందున ఈనెల 14వ తేదీ లోపల జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో పాఠశాల, కళాశాల ఐఎన్ఓఎస్, హెచ్ఓఐఎస్ ఆధార్‌కార్డు, ఆధార్ లింక్ చేసిన నంబరు ఎన్ఎస్‌పి యూజర్ ఐడి, పాస్వార్డ్ తీసుకుని ఆధార్ అథెంటిఫికేషన్ చేయించుకోవాలని ఆమె తెలియచేశారు. ఇతర వివరాల కోసం 8977226128, 9676506916 నంబర్లలో సంప్రందించాలన్నారు. ఈ నెల 12 తేదీ రెండో శనివారం కూడా బయోమెట్రిక్ నమోదుకు కార్యాలయంలో సంప్రదించవచ్చున్నారు.

## సిద్ధీపురం,వీర్లగుడిపాడు గ్రామాలలో పర్యటించిన ట్రైని కలెక్టర్



**సంగం ఆగస్టు 11 ప్రభాతవార్త** సంగం మండలంలోని సిద్ధీపురం, వీర్లగుడిపాడు గ్రామాలలో ట్రైని కలెక్టర్ సంజనాసింహ, తహసిల్దారు నాగరాజు పర్యటించారు.ల్యాండ్ డిస్పూట్ , స్పందన అర్జీలు, విషయమై విచారణ చేసి సర్వే చేయించారు.ఆదారాలన్ని పరిశీలించి త్వరలో సమస్యలు పరిష్కరించడం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారి రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## 4.5కోట్లతో నగరంలో అండర్ టెన్నల్ ఫిష్ అక్వేరియం ఎగ్జిబిషన్



**నెల్లూరు,ఆగస్టు11 ప్రభాతవార్త-విద్య** జిల్లా చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో సుమారు రూ.4.5 కోట్ల రూపాయల వ్యాయంతో నగరంలోని స్థానిక ఎన్‌టిఆర్ నగర్ శ్రీవేణుగోపాల్ స్వామి కాళాశాల (ఎస్‌విజిఎస్)గ్రౌండ్స్‌లో భారీ అండర్ టన్నెల్ ఫిష్ అక్వేరియం ఎగ్జిబిషన్‌ను ఏర్పాటుచేశామని ఎగ్జిబిషన్ ప్రోప్రైటర్ ఎం. రాజారెడ్డి, ఆర్గనైజర్ ఎస్‌కె.బాబు లు తెలిపారు. శుక్రవారం నగనరంలోని స్థానిక ఎగ్జిబిషన్ ప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర ్బంగా వారు మాట్లాడుతు గతంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ కు ప్రజలనుండి వచ్చిన ఆదరణ మరువలేదనిదని, దానిని దృష్టిలో ఉంచుకుని మరిన్ని నూతన హంగులతో, నూతన చేపలతో సుమారు 25 ఎకరాల సువిశాల ప్రాంగణంలో ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. ఇప్పటి వరకు జిల్లా ప్రజలు చూడని భారీ సముద్ర, నదుల చేపలతోపాటూ ఇతర అమెజాన్ నుండి ప్రతే ్యంగా తెప్పించిన ఆరు అడుగుల ఆరాపైమా చేప, 160 కేజీల భారీ చేపలు, 8కేజీల స్టింగ్‌రే , అత్యంత లోతైన సముద్ర మట్టాల్లో నివశించే ఎలక్ట్రికల్ ఈల్స్ చేపలు ఉన్నాయన్నారు. అలాగే 5.5 అడుగల పొడవు గల ఆలిగేటర్స్, టార్ టాయిస్‌లు, ఫ్లైయింగ్ చేపలు, షార్క్, ఈగల్ చేపలు, ఆర్వానాలు ఇలా సుమారు 3000 వేల రకాల చేపలు ఈ ప్రదర్శలో ప్రదర్శించనున్నామన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో ఆకె ్వరియంలతోపాటూ నాలుగు భూగర్భ టన్నెల్లు ఏర్పాటుచేశామని ఇవి ప్రత్యేక ఆకర్షన అని పేరొ ్కన్నారు. దీని ముఖద్వారాన్ని 50లక్షల ఖర్చుతో ఫిరానా చేప ఆకృతితో ఎంతో వ్యయప్రయాలకు ఓర్చి ఏర్పాటుచేశామన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా షెడ్స్, జెంబో టెంట్స్ ఏర్పాటుచేశామన్నారు. అలాగే ఈ ఫిష్ ఎగ్జిబిషన్‌తోపాటూ ఎప్పుడూ చూడని 22 రకాల ఎమ్యూజ్‌మెంట్ రైడ్ ్స, స్టాల్స్‌ని, వివిధ రకాల నూతన తినుబండారానలు ఏర్పాటుచేశామని, ఫ్యామిలీ మెత్తం షాపింగ్ చేసుకునేందుకుఉ వీలుగా దుకాణాలను కూడా నిర్మించామన్నారు. జిల్లా వాసులు అందరూ కుటుంబ సమేతంగా వచ్చి వీక్షిస్తే సంతోషంతో పాటూ విజ్ఞానాన్ని కూడా పెంచుకోవచ్చున్నారు. సుమారు 80 రోజుల పాటూ జిల్లా వాసులకు కనువిందు చేయనున్న తమ ఎగ్జిబిషన్‌ను ఆదివారం నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ చేతులమీదుగా ప్రారంబించనున్నామని, ఉదయం 11 గంటలనుండి రాత్రి 10 గంటలవరకు సందర్శకులను అనిమతిస్తామన్నారు. అందరూ తమను ఆదరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండబిట్రగుంటలో ముగ్గురిని హత్య చేసిన కేసులో ముద్దాయిలు అరెస్ట్



**కావలి, ఆగస్టు 11 ప్రభాతవార్త** కొండబిట్రగుంట గ్రామంలో తీవ్ర సంచలనం సృష్టించిన ముగ్గురిని హత్య చేసిన కేసులోని ముద్దాయిల్ని శుక్రవారం కావలి రూరల్ పోలీసులు పట్టుకున్నారు. కావలి డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముగ్గురి హత్యలకు పాల్పడిన ఉదంతాన్ని డిఎస్పీ వెంకట రమణ వెల్లడించారు. ఈ రోజు బుడమగుంట క్రాస్‌రోడ్డు వద్ద ఈ ముగ్గురు ముద్దాయిల్ని కావలి రూరల్ సిఐ రాజేష్ సిబ్బందితో అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మందాటి మౌనిక, మందాటి కృష్టయ్య, దగదర్తి మండలం పెద్దపుత్తేడు గ్రామంలోని అంబటి శాంతమ్మలు ముగ్గురిని కొండబిట్రగుంటలో హత్య చేయడం జరిగిందని తెలిపారు. బోగోలు మండలం కొండబిట్రగుంట గ్రామం మందాటి మాల్యాద్రి, మందాటి మౌళిచంద్ర, మందాటి ధనమ్మలు రెండు ఇనుప రాడ్లతో హత్య చేసినట్లు డిఎస్పీ తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం గ్రామానికి చెందిన వాడకుప్ప పద్మావతి కుమార్తె అయిన మౌనికకు 9 సంవత్సరాల క్రితం బోగోలు మండలం కొండబిట్రగుంట గ్రామ నివాసి అయిన మందాటి మాల్యాద్రి పెద్దకుమారుడైన మందాటి మధుసూదన్‌కు ఇచ్చి వివాహం చేయడం జరిగిందన్నారు. ఈ దంపతులకు మగబిడ్డ మన్విత్ చంద్ర సంతానం వున్నట్లు తెలిపారు. అయితే పెళ్లి అయిన సంవత్సరం నుండి మౌనిక భర్త మధుసూదన్ మద్యం సేవించి ఆమెను మానసికంగా, శారీరకంగా హింసిస్తూ వుండేవాడన్నారు.భర్త వేధింపులకు తాళలేక మౌనిక పలుమార్లు పుట్టింటికి వెళ్లిపోయిందన్నారు. ఆమె భర్త బ్రతిమిలాడుకొని పెద్ద మనుషుల సమక్షంలో కాపురానికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో మౌనిక ఒంటరిగా వున్న సమయంలో ఆమె మామ ఒక రోజు ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో ఆమె పుట్టింటికి మళ్లీ వెళ్లిపోయిందన్నారు. కొద్ది రోజుల పాటు బిట్రగుంటలో అద్దె ఇంట్లో కాపురం వున్నట్లు ఆమె తన అత్త, మామ, మరిదిల ప్రవర్తన సరిగా లేకపోవడంతో పుట్టింటికి వెళ్లిపోయిందన్నారు. నాలుగు సంవత్సరాలుగా పుట్టింటిలోనే మౌనిక వుందన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో మౌనిక మరిది బుచ్చికి వెళ్లి కొడుకు మన్విత్‌చంద్రను తీసుకెళ్లే ప్రయత్నం చేయగా మౌనిక తల్లిదండ్రులు బుచ్చి పోలీస్ స్టేషన్‌లో కిడ్నాప్ కేసు నమోదు చేశారన్నారు. ఈ పరిస్థితులలో మౌనిక భర్త తన ఊబకాయాన్ని తగ్గించుకునేందుకు విజయవాడలో చికిత్స పొందుతూ జులై 28వ తేది చనిపోయాడన్నారు. ఈ విషయం తెలుసుకొని మౌనిక తన బిడ్డను, అమ్మనాన్నలను, బంధువులను తీసుకొని తన భర్త అంత్యక్రియలకు వచ్చిందన్నారు. ఈ నెల 9వ తేది భర్త పెద్దకర్మ నిర్ణయించి వుండటంతో బిట్రగుంటలోనే తన మామ ఇంటిలో వున్నారన్నారు. ఆమెకు తోడుగా ఆమె తండ్రి కృష్టయ్య, అమ్మమ్మ శాంతమ్మలు కూడా వున్నారన్నారు. మౌనిక, ఆమె తండ్రి, అమ్మమ్మలు మౌనిక భర్త చనిపోయినందున అతని వాటాగా వచ్చే ఆస్తి, అతను చేస్తున్న రైల్వే ఉద్యోగం గురించి చర్చించుకున్నారన్నారు.ఈ విషయం తెలుసుకున్న ముద్దాయిలు ఆస్తిలో వాటా, రైల్వే ఉద్యోగం ఇవ్వాల్సి వస్తుందని భావించి వారిని ఎలాగైనా చంపి అడ్డుతోలగించుకోవాలని నిర్ణయించుకున్నారన్నారు. కుట్రపూరితంగా వారిని నమ్మబలికి వారు ముందుగా అనుకున్న పథకం ప్రకారం ఈ నెల 5వ తేదిన మౌనిక,ఆమె తండ్రి కృష్టయ్య, ఆమె అమ్మమ్మ శాంతమ్మలు ముద్దాయిలకు సంబంధించిని ఇంట్లో నిద్రపోతుండగా అర్ధరాత్రి సమయంలో ముద్దాయిలు ముగ్గురు కలిసి మారణాయుధాలతో మృతులను క్రూరంగా కొట్టి చంపేసి పారిపోయారన్నారు. ఈ నెల 6వ తేది బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో మౌనిక తల్లి ఫిర్యాదు చేసిందన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు కావలి డిఎస్పీ వెంకట రమణ ఆధ్వర్యంలో కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం.రాజేష్ సిబ్బందితో హంతకులను చాకచక్యంగా పట్టుకున్నారన్నారు. హత్యకు ఉపయోగించిన ఇనుప రాడ్లను, మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. ముగ్గురిని హత్య చేసిన సంఘటనలో ముద్దాయిల్ని అతి తక్కువ సమయంలో పట్టుకున్న కావలి రూరల్ సిఐ యం.రాజేష్, బిట్రగుంట ఎస్ఐ కె.శేఖర్‌బాబులను జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## ఓటర్ల జాబితా పరిశీలనలో ఆర్డీవో



**అల్లూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని ఓటర్ల జాబితా ప్రక్రియలో భాగంగా బూత్‌లెవల్ అధికారులతో శుక్రవారం ఇంటింటికి వెళ్లి పరిశీలించే కార్యక్రమాన్ని కావలి ఆర్డీవో శీనానాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిఎల్‌వోలతో మాట్లాడుతూ చనిపోయిన వారిని, గ్రామం వదిలి వెళ్లిపోయిన వారిని, పెళ్లి అయి గ్రామం వదిలి వెళ్లిన మహిళల ఓట్లను విచారించి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఫారం 6 ద్వారా ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ చంద్రశేఖర్, కమిషనర్ ఫణికుమార్, పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, బిఎల్‌వోలు నాగేశ్వరరావు, మణికంఠ, దివ్య, కళ్యాణి, గిరీష్‌లు పాల్గొన్నారు.

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి

**తోటపల్లిగూడూరు, ఆగస్టు 11,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి శుక్రవారం తోటపల్లిగూడూరు పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను గురించి అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల విషయంలో జాగ్రత్తలు వాహించాలని సిబ్బందికి సూచించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా పోలీసు స్టేషన్‌ను సందర్శించినట్లు ఎస్పీ తెలిపారు. ఎస్పీతో పాటు పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది ఉన్నారు.

## మహిళల ఆర్ధిక స్వావలంబన దిశగా ప్రభుత్వం చర్యలు



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 11, ప్రభాతవార్త** రాష్ట్రంలోని మహిళలకు అండగా నిలుస్తూ, వారు ఆర్ధిక స్వావలంబన సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హత గల 9.48 లక్షల స్వయం సహాయక సంఘాలలోని 1,05,13,365 మంది అక్కచెల్లెమ్మలు బ్యాంకులకు కట్టాల్సిన రూ.1353 కోట్ల వడ్డీని వారి తరుపున పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లో బటన్ నొక్కి నేరుగా జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్, డీఆర్‌డీఏ, మెప్మా పీడీలు సాంబశివారెడ్డి, రవీంద్ర, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద జిల్లాలో గ్రామీణాభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఏ) ద్వారా 31,674 స్వయం సహాయక గ్రూపులకు సంబంధించి 3లక్షల 52 వేల మంది సభ్యులకు 40.26 కోట్ల రూపాయల మెగా చెక్కును, అలాగే పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ద్వారా 10,295 స్వయం సహాయక గ్రూపులకు సంబంధించి 1,05,305 మంది సభ్యులకు 16.62 కోట్ల రూపాయల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ హరినారాయణన్ లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ నవరత్నాల కార్యక్రమం కింద స్వయం సహాయక సంఘాలు తీసుకుంటున్న రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద వడ్డీ రాయితీని కల్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మూడు సంవత్సరాలు వరుసగా అర్హత గల స్వయం సహాయక సంఘాలకు వైఎస్సార్ సున్నా వడ్డీని నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు చెల్లించడం జరిగిందన్నారు. నాల్గో సంవత్సరం కూడా వైఎస్సార్ సున్నా వడ్డీ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకం కింద నిధులు విడుదల చేసే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమం కింద జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన మొత్తం 41,969 స్వయం సహాయక సంఘాలకు 56.88 కోట్ల రూపాయలను వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ద్వారా నిధులను విడుదల చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వడ్డీ భారం లేకుండా మహిళలకు ఆర్ధిక సహాయం చేయాలన్న లక్ష్యంతో ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్ధిక సహాయాన్ని అందజేస్తుందన్నారు. ఈ పథకం ద్వారా రుణాలు తీసుకుంటున్న సభ్యులు తీసుకున్న రుణాలను సక్రమంగా సద్వినియోగం చేసుకొని తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకున్నప్పుడే రాష్ట్ర ప్రభుత్వం యొక్క లక్ష్యం నెరవేరినట్లవుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## స్వాతంత్ర్య దినోత్సవం రోజు ఉత్సాహంతో పరేడ్ ప్రదర్శన చేయాలి



**నెల్లూరు క్రైమ్, ఆగస్టు 11, ప్రభాతవార్త** స్వాతంత్ర్య దినోత్సవం రోజున పోలీసు అధికారులు, సిబ్బంది మరింత ఉత్సాహంతో పరేడ్ ప్రదర్శన చేయాలని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి సూచించారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు నగరంలోని స్థానిక పోలీసు పరేడ్‌గ్రౌండ్‌నకు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పోలీసు అధికారులు, సిబ్బంది నిర్వహించిన గౌరవ వందనం స్వీకరించిన తదుపరి ఆగష్టు 15వ తేదీ నిర్వహించనున్న కవాతును వీక్షించి సంతృప్తిని వ్యక్తపరిచి, స్వాతంత్ర్య దినోత్సవం నాడు మరింత ఉత్సాహంగా పరేడ్ ప్రదర్శన చేయాలని సూచించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్, జిల్లా పోలీసు కార్యాలయం నందు సిబ్బంది సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పోలీసు సంక్షేమ దివాస్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎటువంటి పరిస్థితులలోనూ కోపోద్రిక్తులు కావద్దని, ఓపికగా, ప్రశాంతంగా ఫిర్యాదుదారులతో మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలను తెలుసుకోవాలని, విధులలో నిర్లక్ష్యం ప్రదర్శించరాదని హెచ్చరికలు జారీ చేశారు. సిబ్బందికి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి వస్తే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. అనంతరం సిబ్బందితో ముఖాముఖి మాట్లాడి అనారోగ్య, వ్యక్తిగత, ప్రమోషన్స్, బదిలీలు, డిజర్స్ న్, కోఆపరేటీవ్, భద్రత లోన్, పిల్లలకు స్కూల్ ఫీజులు, ఈఎల్ఎఫ్‌పీ, ప్రొటేషన్ తదితర అర్జీలను స్వయంగా స్వీకరించి, నిశితంగా పరిశీలించి, సానుకూలంగా స్పందించి, అడ్మినిస్ట్రేటీవ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(క్రైమ్), ఏఆర్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 120 రేషన్ బియ్యం బస్తాలు పట్టివేత



**కావలి, ఆగస్టు 11 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని ఉత్తర శివార్లలో రేషన్ బియ్యం బస్తాలు రెండు వాహనాలలో వస్తున్నట్లు సమాచారం తెలుసుకొని డిఎస్‌వో వెంకటేశ్వరు, ఎఎస్‌వో అంకయ్యలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామున ఈ అధికారులు సిబ్బందితో నెల్లూరు నుంచి కావలి ఉత్తర శివార్లలోని మద్దూరుపాడుకు చేరుకున్నారు. గుడ్లూరు మండలం దారకానిపాడు నుంచి రెండు బొలేరో వాహనాలలో 120 బస్తాలు తరలించడాన్ని పసిగట్టి పట్టుకున్నారు. 6ఎ కేసు నమోదు చేశారు. సివిల్ సప్లయిస్ గోడౌన్‌కు తరలించారు. అయితే స్థానిక అధికారులకు తెలియకుండా ఈ అధికారులు నెల్లూరు నుంచి నేరుగా రావడం రెండు బొలేరో వాహనాలలో అక్రమంగా తరలిస్తున్న 120 రేషన్ బియ్యం బస్తాలు పట్టుకోవడం తీవ్ర సంచలనం సృష్టించింది.

ఇటీవల లోకల్‌గా పనిచేస్తున్న సిఎస్ డిటిలపై జిల్లా ఉన్నతాధికారులకు అనుమానం రేకెత్తించడం,యథేచ్ఛగా రేషన్ బియ్యం బస్తాలు వస్తున్నాయన్న సమాచారంను పట్టించుకోవడం లేదన్న అపవాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం తెల్లవారుజామున సివిల్ సప్లయిస్ జిల్లా అధికారులు చేసిన ఆకస్మిక దాడిలో 120 బస్తాలు పట్టుబడటంతో అనుమానాలు నివృత్తి చేసినట్లయిందన్న ప్రచారం సాగుతోంది. ఈ సమాచారం లోకల్ అధికారులకు తెలిసి వుండి వుంటే ఈ అక్రమ రేషన్ రవాణా తంతును ముడుపులతో ముగిస్తారన్న ప్రచారం కూడా లేకపోలేదు. జాయింట్ కలెక్టర్ కావలి ప్రాంతంలో సాగుతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్టవేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బస్సు అగ్నిప్రమాదంపై చెన్నైకి వెళ్లిన ఆర్టీసి అధికారులు



**ఆత్మకూరు, ఆగస్ట్11ప్రభాతవార్త:** ఆత్మకూరు ఆర్టీసి డిపోకు చెందిన చెన్నై-ఆత్మకూరు బస్సు సర్వీస్ గురువారం రాత్రి చెన్నై సమీపంలోని మాధవరం వద్ద అగ్నికి ఆహుతైంది. బస్సులో ఉన్న 41మంది ప్రయాణీకులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. బస్సు డ్రైవర్ హుసేనయ్య, కండక్టర్ కెవిఎస్‌రెడ్డి సమయస్ఫూర్తిగా వ్యవహరించి ప్రయాణీకులను సురక్షితంగా కిందకు దించారు. ఈసంఘటనపై విచారణ జరిపేందుకు నెల్లూరు ఆర్టీసి ఆర్‌ఎం వెంకటశేషయ్య, మెకానికల్ మేనేజర్ శ్రీనివాసులురెడ్డి, ఆత్మకూరు ఆర్‌టిసి డిఎం షేక్ కరిమున్నీసా, ఎఎంఎఫ్ వర్మతో కూడిన అధికారుల బృందం శుక్రవారం చెన్నై వెళ్ళారు. ఈసందర్భంగా అక్కడ ఆర్టీసి అధికారులతో కలసి సంఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఆర్టీసి బస్సు అగ్నిప్రమాదానికి గురికావడానికి కారణాలను తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికల అనంతరం బస్సు అగ్నికి ఆహుతికావడానికి కారణాలు తెలుస్తాయని ఆర్టీసి అధికారులు తెలిపారు.

**ఆర్టీసి బస్సు ప్రమాదంపై ఎమ్మెల్యే ఆరా**

ఆత్మకూరు ఆర్టీసి డిపో బస్సు ప్రమాదంపై ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆరా తీశారు. ఈసంఘటనలో ఎటువంటి ప్రమాదం జరగలేదని మరింత సమాచారం కోసం నెల్లూరు రీజనల్ మేనేజర్ వెంకటశేషయ్యతో ఆయన సంప్రదించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆత్మకూరు డిపోలోని అన్ని బస్సులను సాంకేతికపరంగా ఒకసారి పరిశీలించాలని ఆర్టీసి అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## నిర్వాసితులకు టిడ్కో గృహాలు అందించేందుకు పరిశీలించండి



**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 11,ప్రభాతవార్త** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని కొత్తూరు ఎన్‌జీవో కాలనీలో స్థలాలను ఆక్రమించుకుని తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్న నిర్వాసితులకు అర్హతలను బట్టి నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని టిడ్కో గృహ సముదాయాల్లో ఇండ్లను కేటాయించే అంశాన్ని పరిశీలించాలని కమీషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రాంతంలోని ఆక్రమణలను కమీషనర్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. కార్పొరేషన్ స్థలాలను ఆక్రమించుకుని నిర్మాణాలను చేపట్టడం చట్టరీత్యా నేరమని ప్రజలకు కమీషనర్ వివరించారు. ఇండ్లు లేని నిరుపేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన టిడ్కోగృహాలను అర్హులందరికి మంజూరు చేసి అందిస్తున్నామని తెలిపారు. ఆక్రమణదారులకు కొంత సమయాన్ని నిర్దేశించి గడువు దాటిన అనంతరం ఆక్రమణలను తొలగించేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బుజ బుజ నెల్లూరు ప్రాంతంలోని రక్షిత మంచినీటి కేంద్రాన్ని సందర్శించి నిర్వహణ సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నీటి శుద్ధి యంత్రాలలోని తాత్కాలిక మరమ్మత్తులను వెంటనే పూర్తి చేసి స్థానిక ప్రజలకు తిరిగి పరిశుభ్రమైన మంచినీరు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక మండపాల వీధి, కాపు వీధి తదితర ప్రాంతాల్లో సంచరిస్తున్న పశువులను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పశువుల యజమానులను గుర్తించి హెచ్చరిక నోటీసులు జారీ చేయాలని కమీషనర్ సూచించారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సెక్యూరిటీ గార్డుకు గాయాలు



**బిట్రగుంట, ఆగస్టు 11 ప్రభాతవార్త** బోగోలు మండలం కప్పరాళ్ళతిప్ప వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న సురేష్‌కు తీవ్ర గాయాలైనాయి. కడనూతలలోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న సురేష్ టివిఎస్ మోటార్‌సైకిల్‌పై కడనూతలకు వెళ్తుండగా నెల్లూరు నుంచి కావలి వైపు వెళ్తున్న లారీ వెనుకనుంచి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయలైన సురేష్‌ను 108 ద్వారా స్థానికులు కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

## బోగోలులో నా భూమి...నా దేశం



**బిట్రగుంట, ఆగస్టు 11 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నా భూమి, నా దేశం, నేలకు వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించడంతో పాటు కార్గిల్ యుద్ధంలో పనిచేసిన మాజీ సైనికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోగోలు సర్పంచ్ అనిత, ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిట్రగుంటలో రైల్వే పరంగా పరిశ్రమలు నెలకొల్పండి



**బిట్రగుంట, ఆగస్టు 11 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బిట్రగుంటలో నిరుపయోగంగా వున్న రైల్వే ఆస్తులను సద్వినియోగంలోకి తీసుకొచ్చి రైల్వే పరంగా అనుబంధ పరిశ్రమలు నెలకొల్పాలని రైల్వే శాఖా మంత్రి అశ్వని వైష్ణవ్‌కు రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావుయాదవ్ శుక్రవారం విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలోని రైల్వే శాఖా మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. భారతీయ రైల్వేలో బిట్రగుంట ప్రాంతానికి చాలా ఘన చరిత్ర వుందని గతంలో బిట్రగుంటను లిటిల్ ఇంగ్లాండ్‌గా పిలిచేవారని తెలిపారు. ఇక్కడ 1800 ఎకరాల రైల్వే భూమితో పాటు కార్యాలయ భవనాలు, రైల్వే కార్మికుల వసతి గృహాలు, మెయిన్‌టనెన్స్ డిపార్ట్‌మెంట్, నిరంతర నీటి సరఫరా, మెడికల్ రిలీఫ్ వ్యాన్, అధికారుల విశ్రాంతి గెస్ట్‌హౌస్‌లు, రైల్వే డ్రైవర్లకు, గార్డులకు రన్నింగ్ రూమ్‌లు, రైల్వే హెల్త్ యూనిట్ వంటి సౌకర్యాలు వున్నాయని ఆయన దృష్టికి తెచ్చారు. అందుకు అనుగుణంగా వందేభారత్ తయారీ యూనిట్, పివోహెచ్ వర్క్‌షాపు, కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు, ఎలక్ట్రికల్ మల్టిబుల్ యూనిట్, పివోహెచ్, ఐవోహెచ్ సౌకర్యాలతో హైస్పీడ్ పార్సిల్ వ్యాన్లు, వ్యాగిన్ల తయారీకి ఈ ప్రాంతం అనుకూలంగా వుంటుందన్నారు. ఇక్కడ వీటిని ఏర్పాటు చేస్తే రైల్వే శాఖకు తక్కువ బడ్జెట్‌తో సమకూరుతాయని తద్వారా ఈ ప్రాంత యువతకు ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు. అంతేకాకుండా అమృత భారత్ స్టేషన్స్ స్కీమ్‌లో కావలి రైల్వే స్టేషన్‌ను చేర్చాలని ఆయన కోరారు. గూడూరు-విజయవాడ సెక్షన్‌లోని రైల్వే కి.మీ. 225/14-16 వద్ద కావలి-పెద్దపవని రోడ్డులో ఎల్‌సి గేటుకు బదులుగా ఆర్‌వోబి నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. గత పది సంవత్సరాలుగా రోడ్డు ట్రాఫిక్ లేకుండా అసంపూర్తిగా ఈ నిర్మాణం జరుగుతుండటంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. తక్షణమే ఈ నిర్మాణపు పనులు సేతు భారత్ గతి శక్తి ప్రాజెక్టు కింద నిధులు కేటాయించి పూర్తి చేయాలని ఆయన దృష్టికి తెచ్చారు. కావలి, బిట్రగుంట, గూడూరు రైల్వే స్టేషన్లలో 16 రైళ్లను ఇటీవల తాత్కాలికంగా నిలిపివేశారని వాటిని పునరుద్ధరించాలని తెలిపారు. కావలి రైల్వే స్టేషన్‌లో వృద్ధులు, మహిళలు, గర్భిణీలు స్టేషన్‌లోని ప్లాట్‌ఫారాలు చేరుకునేందుకు లిఫ్ట్, ఎస్కలేటర్ ఏర్పాటు చేయాలని కోరారు. రుద్రకోట, కెకెగుంట వద్ద రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. కౌరుగుంట వద్ద ఇండస్ట్రియల్ పార్కు కారణంగా ఈ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరగా రైల్వే మంత్రి వీటన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బీద మస్తాన్‌రావు తెలిపారు.

## విషసర్పాల సంచారంతో భయబ్రాంతులకు గురైన విద్యార్థులు



**బిట్రగుంట, ఆగస్టు 11 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాథరావుపేట సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో గురువారం రాత్రి విషసర్పాలు రావడంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. హాస్టల్ చుట్టు ముళ్ళ పొదలు తొలగించకపోవడం, హాస్టల్‌కు ప్రహరీ గోడ లేకపోవడంతో తరచు హాస్టల్ గదుల్లోకి పాములు వస్తున్నాయని విద్యార్థులు తెలిపారు. వెంటనే హాస్టల్‌కు వసతులు కల్పించాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తాటిచెట్లపాళెంలో మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



**బిట్రగుంట, ఆగస్టు 11 ప్రభాతవార్త** బోగోలు మండలం తాటిచెట్లపాళెం గ్రామంలో శుక్రవారం నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కాంద్ర యువనేస్తం వ్యవస్థాపక అధ్యక్షులు కాంద్ర సతీష్‌నాయుడు సహకారంతో శుక్రవారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ వ్యాధులకు సంబంధించిన వైద్యులు డాక్టర్ మాలేపాటి బాలకృష్ణ, డాక్టర్ రవీంద్రరెడ్డి సిద్దు, డాక్టర్ ఎ.వైష్ణవి, డాక్టర్ సిందూరెడ్డి, డాక్టర్ సాదేపల్లి అవినాష్, డాక్టర్ కాటంగారి దినకర్‌లు పాల్గొని రోగులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో పాల్గొన్న రోగులకు కాంద్ర యువనేస్తం సభ్యులు భోజనం, మంచినీరు సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో మెగా వైద్యశిబిరానికి అనూహ్య స్పందన లభించింది.

## నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, ఆగస్టు11 ప్రభాతవార్త :** వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన మార్పులైన డ్రోన్లతో మందుల పిచికారి విధానంపై రైతులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరులోని రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి మండల స్థాయి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొంది పాస్‌పోర్టు కలిగిన వ్యక్తులకు ఉచితంగా గుంటూరు వద్ద శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆసక్తి గలవారు ముందుకు వచ్చి గ్రూపుగా ఏర్పడి సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీలుగలు, జనుము 50 శాతం రాఇతీపై అందుబాటులో ఉన్నాయని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి మాట్లాడుతూ పిల్లిపెసర విత్తనాలను ఈ నెలాఖరు వరకు అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. డ్రోన్ శిక్షణకు భూమి లేనివారికి కూడ అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి సభ్యులు, మండల వ్యవసాయాధికారి ఇందిరావతి, వ్యవసాయ విస్తరణాధికారి ఎం. మాధవి, గ్రామ వ్యవసాయ సహాయకులు చైతన్య, ఎంపీఈవో రాజశేఖర్, రైతులు ఉన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థినుల భారీ ర్యాలీ



**కోవూరు, ఆగస్టు11 ప్రభాతవార్త :** కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు శుక్రవారం ఆజాద్ కీ అమృత్ మహోత్సవంలో భాగంగా కోవూరు పుర వీధుల్లో చేపట్టిన ర్యాలీ ఎంతగానో ఆకట్టుకుంది. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నుంచి ప్రధాన రహదారి మీదుగా గాంధీ పార్కు సెంటర్ అక్కడ వమా త్మునికి నివాళులర్పించి మందబయలు సెంటర్, కొత్తూరు రోడ్డు మీదుగా శాంతి నగర్, పాఠశాల వద్దకు చేరుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ఏఐసీఎఫ్‌కి ఊరందూరు రాజీనామా



**నెల్లూరు టౌన్ ఆగస్టు 11, ప్రభాతవార్త** ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పదవికి రాజీ నామా చేస్తున్నట్లు ఏఐసీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఊరం దూరు సురేంద్రబాబు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సురేంద్రబాబు మాట్లాడుతూ కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల, నా సొంత పనుల ఒత్తిళ్ళతో పూరి స్థాయిలో నా పదవికి న్యాయం చేయలేకపోతున్నానని పేర్కొన్నారు. ఈ పదవి నుండి వైదొలుగుతూ మరే ఇతర బాధ్యతలను నాకు అప్పగించినా ఏఐసీఎఫ్ కొరకు పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఇంతకాలం నాకు సహకరించిన అన్ని జిల్లాల నాయకులకి కృతజ్ఞ తలు చేస్తున్నానన్నారు. తన రాజీనామా లేఖని ఆమోదించాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గద్దపాటి విజయరాజుకి లేఖ పంపినట్లు ఊరందూరు సురేంద్రబాబు తెలిపారు.

## ఎమ్మెల్యే ఆరోగ్యం కొరకు ఆలయంలో ప్రత్యేక పూజలు



**కోవూరు, ఆగస్టు11 ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అనారోగ్యం నుంచి కోలుకుని ప్రజా జీవితంలో అడుగు పెట్టాలని కోరుతూ రెండవ వార్డు సభ్యురాలు మెంటా సౌందర్య-సంపత్ దంపతులు శుక్రవారం స్థానిక కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటింటికీ తిరిగి ప్రతి ఒక్కరి యోగక్షేమాలను అడుగుతున్నారన్నారు. అటువంటి ఆయన ఆరోగ్యంగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో 101 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నియోజకవరనగ యువజన విభాగం సభ్యులు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లు, జగదీష్, వెంకటేష్, మహిళలు ఉన్నారు.

## ఏపీఎన్జీవో రాష్ట్ర మహాసభల గోడపత్రికల ఆవిష్కరణ



**కోవూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త :** కోవూరు సబ్‌ట్రెజరీ అధికారి కిరణ్ ఆధ్వర్యంలో కోవూరు తాలూకా ఎపీఎన్జీవో అధ్యక్షుడు దిలీప్, కార్యదర్శి కోటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ నెల 21,22వ తేదిన జరిగే ఏపీఎన్జీవో రాష్ట్ర మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించడమే కాకుండా కోవూరు మండలంలోని అన్ని శాఖల అధికారులను ఈ మహాసభలకు ఆహ్వానించేలా ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21,22వ తేదిల్లో జరిగే ఏపీఎన్జీవో మహాసభలకు మూడు రోజుల పాటు స్పెషల్ క్యాజివల్ లీవ్ ఇవ్వడం జరిగిందని దీనిని దృష్టిలో పెట్టుకుని కార్యాలయ సిబ్బంది విజయవాడకు విరివిగా రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోవూరు తాలూకా ఎన్జీవో శాఖ ఉపాధ్యక్షుడు దయాకర్, మహేశ్వరి, జాయింట్ సెక్రటరీ జలజాక్షి ఉన్నారు. అంతకు ముందు వారు కోవూరు తహసీల్దార్ పద్మజను, ఎస్సై డి. వెంకటేశ్వరరావు, ఎంఈవో రహీమ్, ఈవోపీఆర్డీ ఆదినారాయణ, సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసరావులను కలిసి ఈ మహా సభలు విజయవంతం అయ్యేలా సహకరించాలని వారు కోరారు.

## మొక్కలు జీవకోటికి ప్రాణవాయువును ఇస్తాయి




**కోవూరు, ఆగస్టు11 ప్రభాతవార్త :** మా మట్టి మా దేశం కార్యక్రమంలో భాగంగా కోవూరు మండలం పడుగుపాడులోని వైకేఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన మాట్లాడుతూ యువత ప్రాథమిక దశ నుంచి దేశ భక్తిని అలవరుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా దేశభక్తి గీతాలు ఆలపించి గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మొక్కలు పెంపకంను ఒక ఉద్యమంగా చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ చిన్నారులకు ఆధార్ వేగవంతం చేయాలి



**కోవూరు, ఆగస్టు11 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆధార్ ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని గ్రామ మహిళా పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకుని వేగవంతం చేయాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మహిళా పోలీసులకు ఈ విషయమై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రంలో విద్యను అభ్యసించే ప్రతి చిన్నారికి తప్పనిసరిగా ఆధార్ కార్డు ఉండాలన్నారు. అనంతరం గృహ నిర్మాణ శాఖ పురోగతిపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సమీక్షలో మండల గృహ నిర్మాణ శాఖ అధికారి మాధవయ్య, ఈవోపీఆర్డీ ఆదినారాయణరావు, తదితరులు ఉన్నారు.


## ఆంధ్రప్రదేశ్ స్టేట్ వక్ఫ్ బోర్డు, విజయవాడ

ఎఫ్-నెంబర్-01/IAW/NLR/2018 | బహిరంగ వేలం ప్రకటన | తేది: 11.08.2023

(తేది 09.08.2023న వెలువడిన ప్రకటనకు సవరణ)

ఇందుమూలముగా తెలియజేయడము ఏమనగా, బుచ్చిరెడ్డిపాలెం మండలము, దామరమడుగు గ్రామములోని వక్ఫ్ బోర్డుకు చెందిన మొహిద్దినియా మసీదు భూములు మొత్తము విస్తీర్ణము ఎకరములు 33.22 సెంట్లు కలదు. గౌరవ ఆంధ్రప్రదేశ్ హై కోర్టు ఆదేశాల మేరకు ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డు, విజయవాడ వారు, మసీదు భూములను మూడు (3)సం॥ కాలము అనగా 17.08.2023 నుండి 16.08.2026 వరకు (కౌలుకు) ఇచ్చుటకు వేలము వేయుటకు నిర్ణయించినారు. సదరు వేలము బుచ్చిరెడ్డిపాలెం మండలము, తహసీల్దార్ వారి కార్యాలయము నందు తేది 17.08.2023 న ఉదయం గం॥ 10.30 ని॥లకు క్రింది షరతులను అనుసరించి జరుగును.

**షరతులు :**

1) వేలం పాటలో పాల్గొను వారు ముందస్తు రూ.10,000/- దరావత్తు చెల్లించి సదరు వేలంపాట లో పాల్గొనగలరు. వేలము పాట ముగిసిన తరువాత వేలము నందు సాగు భూములను దక్కించుకొనని వారికి చెల్లించినా దరావత్తు సొమ్ము వాపసు ఇవ్వబడును. 2) గతములో కౌలు చేసుకొనుచున్న వారు, సంవత్సరము 2023 జూలై నెల నాటికి వారు చెల్లించవలసిన పూర్తి బకాయిలను చెల్లించి వేలం పాటలో పాల్గొనగలరు. బకాయిలు ఉన్న యెడల, అట్టి వారు వేలంపాటలో పాల్గొనుటకు అనర్హులు. 3) వేలం పాటలో పాల్గొనువారు, ఒక ఎకరానికి అప్సెట్ ప్రైస్ కంటే అధిక మొత్తానికి పాడుకున్న వారికి మాత్రమే ఖరారు చేయబడును. 4) అధిక మొత్తానికి వేలంపాట దక్కించుకున్నవారు ప్రతి సంవత్సరము కౌలుదారుడు కౌలు మొత్తమును ముందస్తుగా చెల్లించవలెను (నిర్ణిత సమయంలో కౌలు మొత్తము చెల్లించని యెడల వారు చెల్లించి ధారవత్తు సొమ్మును జప్తు చేయబడును). 5 మిగతా షరతుల కాపి కొరకు రూ.100/- చెల్లించి వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టరు / మసీదు కమిటీ వారి నుండి పొందగలరు. 6) భూములను బిట్ల వారిగా కౌలు నిర్వహించబడును. ప్రతి బిట్టు నందు పై షరతులలో వేలం నందు పాల్గొనవచ్చును. ధరావత్తు రూ.10,000/- లను ప్రతి బిట్టుకి చెల్లించిన వారు మాత్రమే వేలం నందు పాల్గొనుటకు అర్హులు. 7) బిట్ 10& 11 లోని భూములను వేలం పాట నుండి మినహాయించడం జరిగింది. 8) వివరాలకొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు. 9676617453 (వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్)

దామరమడుగు గ్రామము, బుచ్చిరెడ్డిపాలెం మండలము, ఎస్పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా లోని వక్ఫ్ బోర్డుకు చెందిన మొహిద్దినియా మసీదు భూముల వివరాలు

| బిట్ | సర్వే నెంబర్లు | విస్తీర్ణము | బిట్ | సర్వే నెంబర్లు | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|
| 1 | 49, 63/A3 | 2.45 | 7 | 63 A, 64 A, 66A, 66 B-A2, 63 A | 4.25 చేపల చెరువు |
| 2 | 50-A1, 50-B, 52-B, 51 | 3.94 1/2 | 8 | 221 | 1.15 చేపల చెరువు |
| 3 | 42, 51, 52-1A, 52-2A | 3.04 | 9 | 222 223 | 3.10 చేపల చెరువు |
| 4 | 64-2, 64, 63-A3, 66-A1 | 4.39 1/2 | 10 | 227 | 0.25 |
| 5 | 38-2, 37, 37-3, 42, 57 | 3.10 | 11 | మసీదు ఆవరణ | 1.50 |
| 6 | 15 | 6.04 | | | |

సం/- ముఖ్య కార్యనిర్వహణ అధికారి,
ఆంధ్ర ప్రదేశ్ స్టేట్, వక్ఫ్ బోర్డు, విజయవాడ.


## ప్రతిజ్ఞలతో హోరెత్తిన కొత్తూరు



**ఇందుకూరుపేట, ఆగస్టు 11,ప్రభాతవార్త** మండలంలోని కొత్తూరులో జీవీకే హైస్కూల్లో శుక్రవారం ఆజాదికా అమృత్ మహోత్సవం స్థానిక నేతలు, ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో ఎందరో తమ ప్రాణాలకు తెగించి పోరాడి అమరులైనారని తెలిపారు. వారి త్యాగాలను స్మరించుకోవడం మన కర్తవ్యం అని తెలిపారు. ఈ సందర్భంగా వీరులకు వందనం దేశానికి వందనమంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు వైసీపీ నాయకులు కైలాసం శ్రీనివాసులురెడ్డి, కొత్తూరు మాజీ సర్పంచ్ లేబూరు వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ భీమవరపు వెంకటకృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పూనమల్లి రామ చంద్రయ్య, శరత్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సచివాలయ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీల వ్యతిరేకి జగన్

**నెల్లూరు ఆగస్టు 11, ప్రభాతవార్త-వైద్యం** జగన్ బీసీల వ్యతిరేకని టీటీడీ బోర్డు చైర్మన్ నియామకంతో అది తేటతెల్లం అయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలికి మరోసారి రెడ్డి సామాజికవర్గానికి చెందిన వ్యక్తికి కేటాయించడం బీసీల వ్యతిరేకి అనేందుకు తార్కాణమన్నారు. మొన్నటి వరకు పెద్దబాబాయ్ సుబ్బారెడ్డి, ఇప్పుడు చిన్నబాబాయ్ కరుణాకర్‌రెడ్డికి టీటీడీలో స్థానం కల్పించి తన 5ఏళ్ళ పాలనలో తన బంధువర్గానికి ఆ పదవిని కట్టపెట్టడం దారుణమన్నారు. టీడీపీ హయాంలో బీసీకి చెందిన కాగిత వెంకట్రావు, సుధాకర్‌యాదవ్, కృష్ణమూర్తిలను టీటీడీ చైర్మన్లుగా నియమించి గౌడ, యాదవ్, బలిజలకు ఇచ్చి వారిని గౌరవించిందన్నారు. వైసీపీలో రెండుసార్లు సీఎం చిన్నాన్న సుబ్బారెడ్డి, మూడోసారి చిన్నాన్న వరుసయ్యే కరుణాకర్‌రెడ్డిలకి ఇచ్చి బీసీ వ్యతిరేకిగా జగన్ తయ్యారైయ్యాడని ఆయన ఆరోపించారు. టీటీడీ ప్రతిష్టను పెంచేందుకు నియామకాలు చేస్తున్నారా, లేదా దోపిడీ చేసేందుకాని గంజాం ప్రశ్నించారు. ఇకనైనా బీసీలు వాస్తవాలు గమనించి రానున్న ఎన్నికల్లో వైసీపీని భూస్థాపితం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## 13న చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**నెల్లూరు ఆగస్టు 11, ప్రభాతవార్త-వైద్యం** ఈనెల 13న గ్రహణమొర్రి లాంటి పుట్టుకతో వచ్చే వ్యాధులకు చెన్నై హాస్పిటల్ ఇన్ఫర్మేషన్ సెంటర్, చెన్నైలోని మీనాక్షి డెంటల్ కళాశాల, ఆసుపత్రులు చెన్నై వారి సం యుక్త ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నట్లు చెన్నై హాస్పిటల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఛీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్‌వి రమేష్ వెల్లడించారు. శుక్రవారం నగరంలోని కేవిఆర్ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న చెన్నై హాస్పిటల్ సెంటర్ సీఎండి చాంబర్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్, డాక్టర్ నాగేంద్రలు మాట్లాడుతూ 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రహణ మొర్రి, గ్రహణశూల, ముక్కువంకర, ముఖము వంకర, పెదవులు వంకర, చిరునాలుక చీలిక, దవడలు వంకర లాంటి సమస్యలు పుట్టుకతో కలిగి ఉన్న వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. వారికి ఆపరేషన్ చేయడమే కాకుండా మందులు, వారు ఉండేందుకు రూములు, భోజనవసతితోపాటు వారితో వచ్చినవారికి సైతం బస్సు చార్జీలు కూడా అందచేస్తామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం ఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు సరస్వతి నగర్‌లో యూనియన్ బ్యాంక్ పక్కన, రత్నం హైస్కూలు ఎదురుగా ఉన్న చెన్నై హాస్పిటల్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌లో నిర్వహించబడుతుందన్నారు. ఉచిత వైద్యానికి వచ్చేవారు ముందుగా పేరు నమోదు చేసుకోవాలని, దాంతోపాటు వారివారి ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటో తెచ్చుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9399999990, 9399999951 నంబర్లలో సంప్రదించవచ్చున్నారు. ఈ సమావేశంలో వారితోపాటు అనిత పాల్గొన్నారు.

## సోమశిలలో నేలతల్లికి వందనం



**అనంతసాగరం, ఆగస్ట్11ప్రభాతవార్త:** మండలంలోని సోమశిలలో నేలతల్లికి వందనం కార్యక్రమాన్ని ఎన్ఆర్ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి జాతీయ ఉపాదిహామీ ఎపిఒ దయాసాగర్ హాజరయ్యారు. ఈసందర్భంగా నేలతల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా నాభూమి-నాదేశం శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మొక్కలను నాటారు. అనంతరం ఎపిఒ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల గురించి నేల ప్రాముఖ్యతను, మొక్కల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ మహబూబ్‌బాషా, పంచాయతీ సెక్రటరీ పుల్లయ్య, వైసిపి నాయకులు పోలిరెడ్డి, గుండుబోయిన వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## 15లోపు ఆక్రమణలు తొలగించాలి

**అనుమసముద్రంపేట, ఆగస్ట్11ప్రభాతవార్త:** ఏఎస్‌పేట పంచాయతీ పరిధిలోని దర్గా ప్రాంతంలో సర్వే నెంబర్ 133,124లో గల ఆక్రమణలను స్వచ్ఛందంగా ఈనెల 15లోపు తొలగించాలని గ్రామపంచాయతీ వారు తెలిపారు. 16వ తేదీ ఆక్రమణల విషయాన్ని పరిశీలించి ఎపి లోకాయుక్త కరూ న్లు వారి ఆదేశా లప్రకారం రోడ్డు 30అడుగుల వెడల్పు ఉండేలా జిలా లపంచాయతీ అధికారి ఉత్తర్వులు జారీ చేసి ఉన్నా రు. కావున 17వ తేదీ రెవెన్యూ , పోలీసుల సహకారంతో ఆక్రమణలను తొలగిస్తామని పంచాయతీ వారు తెలిపారు.


**ANNOUNCEMENT**

★ I N VIDYAVATI HAVE LOST my original registered site document No-5278/1992 at nellore Dhanalakshmi puram xerox center. If found CONTACT:9440439708.

(Ro.No. 21163)

## జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు ఆమంచిని కలిసిన కావలి పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్



**కావలి రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు ఆమంచి స్వాములను చీరాలలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూలబొకె అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. జనసేన పార్టీ బలోపేతానికి తగిన సూచనలు, సలహాలు ఆమంచి అందజేశారు. పార్టీని ఏ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలో దిశానిర్దేశం చేశారు. ఏ సమస్య వచ్చినా అండగా వుండి పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని కావలి జనసేన పార్టీ నాయకులకు, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్‌కు ఆమంచి స్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయివిఠల్, కావలి నియోజకవర్గ పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాధ్, కావలి రూరల్ మండల అధ్యక్షులు జి.వెంకి, పట్టణ ఉపాధ్యక్షులు జి.నాగార్జున, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.నయీమ్, కార్యదర్శి ప్రవీణ్, 15వ వార్డు ఇన్‌చార్జ్ మురళీకృష్ణ, 9వ వార్డు ఇన్‌చార్జ్ తోట శరణ్, జనసేన పార్టీ నాయకులు యం.డి.ఆజం, జనసైనికులు పాల్గొన్నారు.

## సర్వసభ్యసమావేశంలో రచ్చరచ్చ



**వరికుంటపాడు, ఆగస్ట్11, ప్రభాతవార్త:** గత సమావేశాల్లో వేదికపై తమకు స్థానం కల్పించారంటు నేడు జరిగిన సమావేశంలో తనకెందుకు కుర్చీవేయలేదని మండల సర్వసభ్య సమావేశంలో ఎం.పి.డి.ఒను ప్రశ్నిస్తున్న వైస్ ఎం.పి.పి దేవనబోయిన మధు ప్రతి సమావేశంలో ఇలానే చేస్తు, సమావేశం జరగకుండ అడ్డుకుంటున్నా రంటు ఎం.పి.పి గవదకట్ల వెంకటల క్ష్మమ్మ ప్రశ్నించడంతో వివాదం మొదలైంది. ఈవివాదంకాస్త ఎం.పి.పి వర్గీయులందరు సమావేశపు మందిరంలోకి చొచ్చుకొనరావడం ఆపై ఎం.పి.పి వర్గీయులకు వైస్ ఎం.పి.పిలమధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో అక్కడ ఏంజరుగుతుందో తెలియక అదికారులు బిక్కమొకాలేశారు. ఈకుర్చీల కుమ్ములాటకాస్త మాజి ఎం.పి మేకపాటి రాజమోహన్‌రెడ్డి వద్దకు వైస్ ఎం.పి.పి తీసుకెళ్ళడంతో ఆయన ఫోన్‌లోనే ఎం.పి.పికి సర్దిచెప్పే ప్రయత్నం చేయగ ఆమె సున్నితంగ తిరస్కరించింది. ఎలాంటి పక్షంలోనైన వేదికపైకి అతనిని ఆహ్వానించేదిలేదని ఖరాకండిగ తేల్చి చెప్పింది. దీంతో చేసేదేమిలేక వైస్ ఎం.పి.పి దేవనబోయిన మధు సమావేశపు మందిరంనుండి వెళ్ళిపోయాడు. అనంతరం ఎం.పి.పి అధ్యక్షతన సమావేశం నిర్వహించి వివిదశాఖల పనితీరు వాటి పురోగతిపై సమీక్షించారు. ప్రతి సమావేశంకూడ ఎలాంటి నిర్ణయాలు తీసుకోకుండ ముగుస్తుండడంపై అక్కడికొచ్చిన అదికారులు గుస, గుస లాడడం విశేషం. ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు, తహసిల్‌దార్ సయ్యద్‌ఇక్బాల్, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ జిలానీభాష, వివిదశాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మేకపాటి రాక

**వరికుంటపాడు, ఆగస్ట్11, ప్రభాతవార్త:** గడప, గడపకు మన ప్రభుత్వంలో భాగంగ మండలంలోని తూర్పుచెన్నంపల్లి గ్రామంలో జరుగనున్న కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త రానున్నారని ఎం.పి.పి గవదకట్ల వెంకటలక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మద్యాహ్నం 2గంటలకు ఈకార్యక్రమం జరుగుతుందని కావున మండలంలోని సర్పంచ్‌లు, ఎం.పి.టి.సి సభ్యులు, జెట్.పి.టి.సి సభ్యులు, వై.సి.పి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని ఎం.పి.పి కోరారు.

## బిఎల్‌ఓలు పారదర్శకంగ భాద్యతలు నిర్వహించాలి



**జలదంకి, ఆగస్ట్11, ప్రభాతవార,** బూల్ లెవల్ అదికారులు విధుల పట్ల పారదర్శంగ వుండాలని తహసిల్‌దార్ పద్మావతి అన్నారు. స్నానిక కార్యాలయంలో శుక్రవారంబి.ఎల్.ఒలతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగ పలుసూచనలు సలహాలు ఇచ్చారు. ఎన్నికల కమీషన్ ఇచ్చిన ఆదేశాలను తప్పక పాటించాలని పిలుపునిచ్చారు. నిర్లక్ష్యం వహిస్తే అటువంటివారిని గుర్తించి చర్యలుతీసుకుంటామని తెలిపారు. 18ఏండ్లు నిండిన వారందరికి ఓటుహక్కు కల్పించాలని చెప్పారు. మృతులు, గ్రామంనుంచి పర్మినెంటుగ దూరప్రాంతాలకు వెళ్ళినవారిని గుర్తించి పక్కా సమాచారంతో మసలుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐ శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోటార్‌సైకిల్‌తో రైల్వేగేటును డీకొని యువకుడికి తీవ్రగాయాలు



**బిట్రగుంట, ఆగస్ట్11, ప్రభాతవార్త:** విజయవాడ రైల్వేడివిజన్ పరిధిలోని బిట్రగుంటలో శుక్రవారం రైల్వేగేటును మోటార్‌సైకిల్‌తో డీకొని యువకుడికి తీవ్రగాయాలై నాయి. యువకుడు మండలంలోని జక్కేపల్లిగూడూరు కమ్మపాళెంకు చెందిని పులెందుల దేవకుమార్‌గ గుర్తించారు. గాయపడిన వ్యక్తిని 108 వాహనంద్వారా చికిత్స కోసం కావలి ఏరియావైద్యశాలకు తరలించారు. కాగ ఈఘటనలో రైల్వేగేటు మరమ్మత్తులకు గురికావడంతో రైల్వే సిబ్బంది యుద్దప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టారు. ఈకారణంగ కొన్ని గంటలపాటు ట్రాపిక్‌కు అంతరాయం కలిగింది.

## వీర జవాన్‌కు ఘన సన్మానం



**కోవూరు, ఆగస్టు11 ప్రభాతవార్త :** 22 సంవత్సరాలుగా సైన్యంలో చేరి దేశం కోసం విశిష్ట సేవలు అందించిన వీర జవాన్ షేక్ జిలానిబాషాను సన్మానించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని గ్రామ సర్పంచ్ సీహెచ్ లక్ష్మీనారాయణ తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామ పంచాయతీలో ఆజాద్ కీ అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జిలాని బాషాను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత మాట్లాడుతూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజల కోసం పోరాడే సైనికులను సత్కరించడం మన ధర్మం అన్నారు. ఇటువంటి వ్యక్తులను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. తమ కుటుంబ సభ్యులను సైతం వదిలివేసి దేశం కోసం విశిష్ట సేవలందించిన ఇటువంటి వ్యక్తులు నేటి యువతకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, వార్డు సభ్యులు షేక్. రఫీ, కె. సుమలత, షేక్ షరీఫ్, సబిత, వాలంటీర్లు, సచివాలయం ఉద్యోగులు ఉన్నారు.

## స్వర్ణాల చెరువు అభివృద్ధికి ఏపీయుఐఏఎంఎల్ అధికారుల పరిశీలన



**నెల్లూరుటౌన్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు రివర్ ఫ్రండ్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలోని స్వర్ణాల చెరువు అభివృద్ధికి తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అస్సెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ (ఏపీయుఐఏఎంఎల్) చీఫ్ ఆర్కిటెక్ట్ కిరణ్‌కుమార్, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మరమ్మత్‌లు అధికారులకు సూచించారు. వారు నెల్లూరు నగరంలోని స్వర్ణాల చెరువు నెక్లెస్ రోడ్ తీర ప్రాంతంలో శుక్రవారం పర్యటించారు. స్వర్ణాల చెరువు తీరం వెంబడి నడకమార్గం, ప్రహరీ గోడ నిర్మాణం, వ్యర్థాల నుంచి తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, గజేబో, మోరల్ ఆర్ట్స్ తదితర నిర్మాణాల ప్రతిపాదనలను సిద్ధం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్‌ఈ సంపత్‌కుమార్, ఈఈ సంజయ్, డీఈ చంద్రయ్య, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా ఉండాలి



**నెల్లూరు ఆగస్టు 11, ప్రభాతవార్త–వైద్యం** ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో తమ్మిశెట్టి హరి, ప్రభుసాయి ఆధ్వర్యంలో దాదాపు 200మందితో వారు ఎమ్మెల్యే సమక్షంలోఏ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని కోటంరెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ పార్టీ గౌరవాన్ని పెంచే విధంగా పార్టీని పనిచేయాలన్నారు. రూరల్ నియోజకవర్గంలో కష్టకాలంలో తనకు అండగా ఉండేందుకు ఎంతోమంది పార్టీలో చేరుతూ నాకు ఉండడానికి వస్తున్న ప్రతిఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేశారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి



**నెల్లూరు ఆగస్టు 11, ప్రభాతవార్త–వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమౌతుందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని సజ్జాపురం గ్రామంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో కోటంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడకి మీ అందరి ఆశీస్సుల కోసం వచ్చానని, మరలా నన్ను ఎమ్మెల్యే గెలిపించి మీ సేవ చేసుకునే భాగ్యం కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, గుంజి పోలయ్య, పాశం గోపాలయ్య, గుంజి శ్రీధర్, వెంకటరమణ, ఎరగెల శేఖర్, ఎరగెల శివ, రాందాసు, హజరత్, అప్పకూటి ప్రసాద్, ప్రభాకర్, బెల్లంకొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ వస్తేనే చిరువ్యాపారుల అభివృద్ధి సాధ్యం




**నెల్లూరు టౌన్ ఆగస్టు 11, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలోని చిరువ్యాపారులు సైతం ఆర్థికంగా ఎదుగుదల సాధ్యమౌతుందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. శుక్రవారం నగరంలోని 43వ డివిజను పరిధిలోని ఖుద్దూస్ నగర్‌లో నిర్వహించిన మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నారు. నారాయణ ఒక సామాన్యుడిలా టీ అంగడి, మొక్కజొన్నలు అమ్ముకునే వారితో అన్న వ్యాపారం ఎలాసాగుతోందని సరదగా పలకరిస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రతి ఇంటికి మహాశక్తి గోడ స్టిక్కర్లను అతికిస్తూ టీడీపీకి ఓటు వేసి చంద్రబాబునాయుడుని సీఎం చేయాలని స్థానికులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాధ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

### మంచాలు, దుప్పట్లు, వాషింగ్ మిషన్లు వితరణ చేసిన సీపీఓ కార్యాలయ సిబ్బంది



**నెల్లూరు టౌన్, ఆగస్టు 11, ప్రభాతవార్త** నగరంలోని కొండాయపాలెం గేటు సమీపంలోని అనాధ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ సందర్శించారు. శుక్రవారం సాయంత్రం వసతి గృహంలో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సాలెం రాజు ఆధ్వర్యంలో వారి కార్యాలయ సిబ్బంది సహకారంతో సమకూర్చిన 15 మంచాలు, దుప్పట్లు, దిండ్లు, వాషింగ్ మిషన్‌ను కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. గదుల్లో లైటింగ్ సౌకర్యాన్ని కూడా కల్పించనున్నట్లు సాలెం రాజు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులో ముచ్చటించారు వారికి అందిస్తున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంచి కార్యక్రమాన్ని చేపట్టిన చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సాలెం రాజును, వారి సిబ్బందిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ శాఖల్లోని అధికారులకు, సిబ్బందికి స్ఫూర్తి కలిగించేలా కార్యక్రమాన్ని చేపట్టడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, సీపీఓ సాలెంరాజు, సీపీఓ కార్యాలయ అధికారులు ఎస్‌వి శ్యాంకుమార్, సీహెచ్ మధుసూదన్‌రావు, టి.లక్ష్మీ నరసింహం, ఏ.శ్రీనివాసులు, ఎన్.శ్రీనివాసులు, మహాలక్ష్మీ, శోభారాణి, సామ్రాజ్యం, ముజహార్ అహ్మద్, ఏఎస్ఓలు, వార్డెన్ శివరాం తదితరులు పాల్గొన్నారు.




## గండికోట " స్ఫూర్తి కెరటం "

### అక్షర తపస్వీ 25 ఏళ్ళ ప్రయాణం ...250 పురస్కారాలు,2 వేలు ప్రశంసాపత్రాలు






**బుచ్చి ఆగస్టు 11 ప్రభాతవార్త** అక్షరం, సాహిత్యం, సేవాభావం, చైతన్యం, పర్యావరణం అనే జ్ఞానేంద్రియాలను నిరంతరం పరితపిస్తూ పిల్లలంతా పాంశాలలో ఉండాలనే దృడ సంకల్పంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, జిల్లా రిసోర్స్ గ్రూఫ్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్ ఎందరికో స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక పంచాయితీలోని రామచంద్రాపురం ప్రాధమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు గండికోట సుధీర్‌కుమార్ పిల్లలకు బోధనతోపాటు, విలువలు, సామాజిక స్పృహ, నీతికధలు, పోషకాహారంపై వారికి పూర్తి అవగాహన కల్పిస్తున్నారు. కరోనా సమయంలో ఆన్‌లైన్ ద్వారా విద్యాబోధన తల్లిదండ్రులకు బోజన ఏర్పాట్లు చేసి అందరి చేత శభాష్ అనిపించుకున్నారు. ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం, స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలను విద్యార్దులకు వివరిస్తూ ముందుకు వెళుతున్నారు. నిత్యం ఏదో ఒకటి చేయాలని, మాతృభాషను కాపాడాలని ఆయన పరితపిస్తుంటారు. విద్యార్థులకు జలసంరక్షణ, కాలుష్యం, విద్యుత్ పొదుపు చేయడం వంటి విషయాలపై క్విజ్, వ్యాసచరన పోటీలు నిర్వహిస్తూ నిత్యం విద్యార్దులతో మమేకమై వారిని ముందుకు నడిపిస్తుంటారు. గత 25 సంవత్సరాలుగా ఆయన ఏపాఠశాలలో పనిచేసినా విద్యార్దులకు కావలసిన విద్యాసామాగ్రిని దాతల ద్వారా పంపిణీ చేయిస్తున్నారు . గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహించి గ్రంధాలయాలపై అవగాహన కలుగ చేస్తున్నారు. తెలుగుభాషకు సేవ చేసిన జాషువా, శ్రీశ్రీ వంటి కవుల సాహిత్యాన్ని విద్యార్దులకు వివరిస్తుంటారు. నేలపైనే కూర్చోని పిల్లలతో కలిసిపోయి ఎటువంటి భయం లేకుండా విద్యాబోధన చేస్తున్నారు. ప్రాముఖ్యత గల రోజులను వివరించడం, ర్యాలీలు నిర్వహించడం, పరిశుభ్రతపై అవగాహన కలుగ చేయడం, యోగా, ధ్యానం ప్రయోజనాలతో విద్యార్దుల జీవితాలలో వెలుగులు నింపుతున్నారు. సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలు అందిపుచ్చుకోవాలనే సంకల్పంతో పాఠశాలలోనే పండుగలను నిర్వహించడం, వాటి ప్రాముఖ్యతపై పోటీలు నిర్వహించడం చేస్తుంటారు. ఆటపాటలతో కూడిన విద్యాబోధన చేయడం ద్వారా ఆయనను పిల్లల మాష్టారు అని పిలుచుకుంటుంటారు. పిల్లల్ని క్షేత్రస్థాయికి తీసుకొని వెళ్లి పోస్టాపీసు, ప్రభుత్వం కార్యాలయా లు, వ్యవసాయ క్షేత్రాలపై చక్కగా వారికి అవగాహన కల్పిస్తారు. దొడ్ల పద్మిని పాఠశాలకు కేంద్ర ప్రభుత్వ ఫిట్ ఇండియా సర్టిఫికేట్ కూడా ఆయన పనిచేసే సమయంలోనే వచ్చింది.

**అవార్డులలో కొన్ని ;** నెల్సన్ మండేలా సేవా పురస్కరం, సర్వేపల్లి రాధాకృష్ణనన్ విద్యా పురస్కారం, జీవన సాఫల్య పురస్కరం, ఇండియన్‌స్మార్ట్ నేషనల్ అవార్డు, అడివి బాపిరాజు పురస్కారం, శ్రీశ్రీ సాహిత్య పురస్కారం, పింగళి వెంకయ్య జాతీయ పురస్కారం, యునిసెఫ్ వారి ప్రైడ్ ఆఫ్ ఇండియా పురస్కారం, వివేకానంద జాతీయ పురస్కారం , గిడుగురామమూర్తి తెలుగువెలుగు పురస్కారం, పూలే పురస్కారంతోపాటు 250 పురస్కారాలు, 2 వేలకు పైగా ప్రశంసాపత్రాలు అందుకొని పలు విశ్వవిద్యాలయాల సెమినార్‌లలో పాల్గొంటు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

## కళ్ళ పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక జాగ్రత్త తీసుకోవాలి



**నెల్లూరుటౌన్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** కళ్ల విషయంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక జాగ్రత్తవహించాలని డాక్టర్ నిహారిక అన్నారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని కొండయ్యపాళెం గేట్ సెంటర్ వద్ద ఉన్న అబైడింగ్ హోప్ ట్రస్ట్‌లో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లలు కళ్లపై అశ్రద్ధ వహించి ఆటలపై దృష్టితో కళ్లను పోగొట్టుకునే ప్రమాదం ఉందని తల్లి దండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. కళ్ళకలక, ఇతర అంటు వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కళ్లు ఆరోగ్యంగా ఉంటే శరీరమంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ప్రముఖ కంటి వైద్య నిపుణుడు డాక్టర్ ప్రేమ్‌చంద్ మాట్లాడుతూ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ నిర్మల్‌కుమార్ 18 నెలల నుండి పేదలకు న్యూట్రిషన్ ఆహారము అందజేయడం హర్షనీయమ న్నారు. ట్రస్ట్ అధ్యక్షుడు నిర్మల్ కుమార్ మాట్లాడు తూ కళ్ల పరీక్షలు నిర్వహించి అవసర మైన వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగు తుం దన్నారు. ఈ సందర్భంగా పలువురికి ఒక నెలకు సరిపోయే బలవర్ధకమైన ఆహారం గల ప్యాకెట్లను అంద జేశారు. డాక్టర్ నిర్మల్‌కుమార్, జయప్రకాష్, శివ, క్రాంతి, సిస్టర్ రమ, సిస్టర్, జయ, నిఖిల్, రూత్ బినోమి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు సముచిత స్థానం

**నెల్లూరు ఆగస్టు 11, ప్రభాతవార్త–వైద్యం** మహిళలకు మహాశక్తి చైతన్య రథయాత్రలతో సముచిత స్థానాన్ని తెలుగుదేశం పార్టీ కల్పిస్తోందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని 49, 50 డివిజన్లలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమాన్ని నారాయణ, ఆయన సతీమణి రమలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ మహాశక్తి కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. మహానాడులో చంద్రబాబు మహిళల కోసం ప్రత్యేకంగా ఈ మహాశక్తి కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 18ఏళ్ళ నుంచి 59 ఏళ్ళ వయస్సున్న మహిళలకు నెలకు రూ.1500లు అందిస్తామని, చదువుకునే ప్రతి ఒక్కరికి ఏడాదికి రూ.15వేలు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరు సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు

**అల్లూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త** అల్లూరు, నార్త మోపూరు సబ్‌స్టేషన్‌లలో శనివారం మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఎఇ షరీఫ్ తెలిపారు.